
## అడల్ట్స్ ఓన్లీ కథ



# మేనత్త కొడుకు మొగుడేనా?

పొన్నాడ సత్యప్రకాశరావు




''అంతేనంటావా అన్నయ్యా కావ్యని నీ కోడలుగా చేసుకోనంటావు. ఇదేనా ఆఖరి మాటా?'' కఠినంగానే అడిగింది సరళ.

''నేను చెప్పేది వినకుండా అర్థం చేసుకోకుండా నువ్వు కోపగించుకొంటే నేనేం చేసేది సరళా'' బాధపడుతూనే అన్నాడు శ్రీధర్.

''కావ్యని కోడలుగా చేసుకొంటానంటే నువ్వేం చెప్పినా వింటా. చేసుకోకపోడానికి సాకులు ఎన్ని చెప్పినా వినను''

''సాకులు కాదమ్మా. నేను వాళ్ళిద్దరి సుఖం కోసమే చెబుతున్నా''

''నువ్వో రచయితవి. వక్తవి కావచ్చు. నీ భావాలు బయట బజార్లో సభల్లో చెప్పుకో. చప్పట్లు కొడతారు. ఇంట్లో చెబితే చివాట్లే'' సరళ ఆవేశం పట్టలేకపోతోంది.

శ్రీధర్ జవాబివ్వక తల తిప్పుకున్నాడు.

ఆ మౌనం చూసి మరింతగా మండిపడుతూ- ''నిన్ను ఒప్పిస్తానని మీ బావగారితో పందెంకట్టి మరీ వచ్చాను. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని వెళ్ళను. కావ్య కూడా బావమీద ఆశలు పెంచుకొంది. ఆ పిల్లకేం చెప్పను''

''చూడు సరళా..కావ్యని నా కోడలిగా చేసుకుంటానని నేను ఎప్పుడూ మాట వరసకు కూడా అనలేదు''

''సరళ ఎన్నోసార్లు నాతో అందండీ. కావ్య చక్కని పిల్లండీ, మనలో ఇమిడిపోతుంది. పై వాళ్ళ పిల్లని చేసుకుంటే ఎలా ఉంటుందో ఏమో? ఓసారి ఆలోచించు బావా'' శ్రీధర్ భార్య లలిత కలగజేసుకుంది.

ఆమె భర్తని బావా అనే పిలుస్తుంది.

''నువ్వు నోర్ముయ్. నీకేం తెలీదు'' అరిచాడు శ్రీధర్.

''అయితే నీకేం తెలుసో చెప్పరా! దగ్గర సంబంధాలు చేసుకోవడం మంచిది కాదని సైన్స్ చెబుతోందంటావా..నా పిల్లలు ఎంత ఆరోగ్యంగా ఉంటారో నీకూ తెలుసు కదా. మీ బావగారు ఫుట్‌బాల్

**శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన**

ఛాంపియన్. దేనికీ లోటు చెయ్యను. కట్నుకానుకల మీద ఆశ లేదంటున్నావాయే! వాళ్ళిద్దరికి చిన్నప్పటినుంచి స్నేహం కూడా ఉంది కదా'' సరళ వదలటం లేదు.

''అందుకే వద్దంటున్నాను'' చెప్పాడు శ్రీధర్.

''ఏమిటీ.. భార్యాభర్తలు ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకోవాలి. ప్రేమా..దోమా అంటూ కథలు రాస్తావుగా.. చిన్నప్పటి నుంచి పరిచయమున్న కిరణ్, కావ్య ఒకళ్ళనొకళ్ళు బాగా అర్థం చేసుకున్న వారే కదా! మరిదేనికి అభ్యంతరం? సుఖపడదంటావు. మరి మీది దగ్గర సంబంధమే కదా. మీరిద్దరు బాగానే ఉన్నారు. లలిత ఇప్పటికీ నిన్ను బావా అనేగా పిలుస్తుంది. ఆ క్లోజన్‌నెస్ చూసి మేం అసూయపడతాం కూడా'' ఆవేశం తగ్గించింది సరళ.

ఎలాగైనా తన కూతురు కావ్యని, అన్న కొడుకు కిరణ్‌కివ్వాలని ఆమె ఆశ.

కానీ శ్రీధర్‌లో మార్పు లేదు.

''సరేరా.. ఇదే మీ ఆఖరి నిర్ణయం అయితే ఇంక నీ గుమ్మం తొక్కను. అసలు ఇంకో క్షణం ఇక్కడ ఉండను''

''సరళా.. ప్లీజ్ నేను ఎన్నో ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఇది. నువ్వు ఆవేశంతో తప్పుడు నిర్ణయం తీసుకోకు'' నెమ్మదిగానే చెప్పాడు శ్రీధర్.

మౌనంగా లోనికి నడిచింది సరళ, గదిలోకి. స్థిమితపడ్డాడు శ్రీధర్.

కానీ అయిదు నిముషాలలో బయటకు వచ్చింది చేత్తో సూట్‌కేస్‌తో.

''గుడ్‌బై రా! నీకు చెల్లి లేదనుకో'' అని వెళ్ళబోతున్న సరళకు అడ్డు తగిలాడు శ్రీధర్ కంగారుగా.

''ఛ. ఏమిటిది సరళా.. మరీ చిన్నపిల్లలా.. అయినా ఇప్పుడు ఎలా వెడతావు? ట్రైయిన్ కూడా లేదాయె''

''ఎలాగో పోతాను. బస్సుమీదో.. నడిచో.. నువ్వు అడ్డులే'' అని చేతులు పట్టుకోబోతున్న లలిత చేతులని విదిలించుకొని గుమ్మం దిగిపోయింది విసురుగా సరళ.

చిన్నప్పటినుంచి చెల్లెలి మంకుతనం తెలిసిన శ్రీధర్ మిన్నకుండిపోయాడు.

''ఏమిటండి.. మీది మరీ మూర్ఖత్వం. కావ్యని ఎందుకు వద్దంటున్నారో అర్థం కావటం లేదు. ఆడపడుచు ఏడుస్తూ వెళ్లడం మంచిది కాదండి. వెళ్ళి తీసుకు రండి''

లలిత మాటలను విననట్లే ఉండిపోయాడు శ్రీధర్.

ఆమె కూడా విసురుగా లోనికి వెళ్ళిపోయింది.

చాలాసేపు బాల్కనీలో కూర్చొండిపోయాడు శ్రీధర్ ఆలోచిస్తూ. బెంగుళూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేస్తున్న కొడుకు కిరణ్‌కి సంబంధాలు చూడటానికి మేరేజ్‌బ్యూరోలో కొడుకు వివరాలు రిజిస్ట్రేషన్ చెయ్యడంతో గొడవ మొదలయ్యింది.

మూడేళ్ళక్రితమే ఎమ్‌టెక్ చేస్తున్నప్పుడు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఓ మల్టీనేషనల్ కంపెని కిరణ్‌ని సెల్క్ట్ చేసుకొంది. బొంబాయిలో ఆరునెలలు, అమెరికాలో ఓ సంవత్సరం పైగా పనిచేసి ఈమధ్యనే బెంగుళూర్ బ్రాంచికి వచ్చాడు కిరణ్. జీతం ఏభైవేలు దాకావస్తుంది.

రెండేళ్ళ క్రితమే బి. టెక్ పూర్తిచేసి హైదరాబాద్‌లో పనిచేస్తున్న తన కూతురు కావ్యని అమెరికా నుంచి రాగానే కిరణ్‌కిచ్చి పెళ్ళిచేద్దామనే ఉద్దేశంతో ఉన్న సరళ, అన్న శ్రీధర్ పై సంబంధాలు చూస్తున్నాడని తెలిసి తుపాన్‌లా శ్రీధర్ ఇంటికి వచ్చింది ఉదయమే.

లలితకు కూడా కావ్యని కోడలుగా తెచ్చుకోవాలనే ఉంది. కానీ ఎవరు చెప్పినా, ఎలా చెప్పినా శ్రీధర్ వినలేదు.


అసలు కారణాన్ని నిన్నటి సంఘటన బలవత్తరం చేసింది. పిల్లలు పెద్దవాళ్ళయినప్పటినుంచి బాధ్యతలు పెరిగినకొద్దీ ఏకాంతం కరువైంది శ్రీధర్, లలితలకు. చాలామందికి మల్లే తల్లిదండ్రులు ఓ దూరపు బంధువు కొడుకు పెళ్ళికి, బిటెక్ చదువుతున్న కూతురు కాలేజీ వాళ్ళు ఏర్పాటు చేసిన టూర్‌కి వెళ్ళడంతో చాలాకాలం తరువాత ఇంట్లోఇద్దరే మిగిలారు.

రాత్రి తొమ్మిందిటికల్లా భోజనాలు కానిచ్చి పడకగది చేరుకొని భార్యకోసం ఎదురుచూస్తున్న శ్రీధర్ భార్య ఎంతకీ రాకపోయేసరికి ''ఏంటి.. ఇంకా వంటిల్లు వదలవా'' అని వచ్చి చూసేసరికి డ్రాయింగ్ రూంలో ఇరుగుపొరుగు వాళ్ళతో మాట్లాడుతూ కనిపించింది. అందులో ఒకావిడ బట్టల వ్యాపారం చేస్తుంది. ఏవో చీరలు ఎంచుకొంటున్నారు.

ఓ చీర తీసుకొచ్చి ''ఎలా ఉందండీ.. స్పెషల్ ఆఫర్‌ట.. రెండు వేలేట. నాలుగు నెలలలో ఇవ్వొచ్చుట''

## కాశ్మీరా (షా) షో!

**సోనీ చానల్ 'బిగ్ బాస్' ప్రోగ్రాంలో పాల్గొన్న హాట్ బేబీ కాశ్మీరా షా వారం వారం బయటికొచ్చే వాళ్ల వరుస క్రమంలో ఒక వారం బయటపడింది. అసలు ప్రోగ్రాం చివరి వరకూ వుండగలిగి ప్రైజ్ కొట్టేస్తుందనుకున్న కాశ్మీరా బయటికి రావడం ఆశ్చర్యమే. 'బిగ్‌బాస్' ఇంట్లో వున్నప్పుడు కాశ్మీరా 'ప్లే' చేసిన విధానం పెద్ద చర్చనీయాంశం అయింది. చాలావరకు మిగతా పార్టిసిపేట్సంతా కాశ్మీరాని బయటికి పంపేయాలని కన్‌ఫెషన్ రూంలో బిగ్‌బాస్‌కి చెప్పడం విడ్డూరం కలిగించింది. ఏదయితేనేం 'బిగ్ బాస్'తో కాశ్మీరా కెరీర్‌కి కొంత బూస్ట్ వచ్చిందనే అనుకుంటున్నారు.**



అంది లలిత.

''చాలా బాగుంది.. తీసుకొని తొందరగారా'' అన్నాడు.

''ఇదిగో వచ్చేస్తాను'' అని వెళ్ళిన లలిత గంట తరువాత వచ్చింది ఉత్త చేతులతో.

ఆబగా లాక్కొన్న శ్రీధర్‌ని విదిలించుకొంటూ ''అబ్బ ఉండు బావా చిన్నపిల్లాడిలా. ఇంకా డైనింగ్ టేబిల్, వంటగది సర్దలేదు. టీవీ చూస్తూ ఉండు వచ్చేస్తాను'' అని వచ్చేసరికి పదకొండు దాటింది.

ఆబగా అల్లుకుపోతున్న శ్రీధర్‌ని ఉన్నట్టుండి వారిస్తూ ''అయ్యో! మర్చిపోయాను. మధ్యాహ్నం సరళ ఫోన్ చేసిందండీ. రేపు ప్రొద్దున్న వస్తుంది. వీలయితే స్టేషన్‌కి రమ్మనమంది. ట్రెయిన్ తెల్లవారు ఝామునాలుగు గంటలకల్లా వచ్చేస్తుందిగా. మీరు వెళ్ళకపోతే ఓ గంట కూర్చుని వెలుతురు వచ్చేక ఆటోలో వచ్చేస్తాను కంగారుపడొద్దు అని చెప్పింది''

''అలాగే నేను వెడతానులే''

''అయ్యో! మీ చెల్లెకి గారెలిష్టం బావా... రేపు ఉదయం టిఫిన్‌కి పప్పు నానబెట్టడం మరచిపోయాను. ఇప్పుడే వస్తానుండు'' అంటూ జాకెట్‌మీద తచ్చాడుతున్న శ్రీధర్ చేతులని విదిలించి లేచి వంటగదిలోకి వెళ్ళింది.

ఓ పదినిమిషాల తరువాత వచ్చింది.

''లైటు ఉంచవే'' అన్నాడు లైటు తీసేస్తున్న ఆమెతో.

''ఛీ..పాడు'' అని వచ్చి ప్రక్కన పడుకొంది.

''పడుకో బావా..మళ్ళీ తెల్లవారుఝాము మూడింటికల్లా లేచి స్టేషన్‌కెళ్ళాలి'' అంది ఆమె నడుం మీద తారాడుతున్న అతని చేతులను వారిస్తూ.

''చీర తీసుకోలేదేం'' ఆమెను ప్రసన్నం చేసుకొని ముగ్గులోకి దించాలంటే ఆమెకి ఇష్టమైన వాటి గురించే మాట్లాడాలి మరి.

''కలర్..డిజైన్ బాగుంది బావా. అయితే బోర్డరు చాలా పెద్దగా ఉంది. చిన్న బోర్డర్‌వి రేపువస్తాయిట'' అంది ఉత్సాహంగా అతని వైపు తిరుగుతూ. ''అయినా పెద్దబోర్డర్ సరళకి నప్పుతుంది. నచ్చుతుంది కూడా. వాటిని కూడా తెమ్మనమని చెబుతానుండండి'' అంటూ లేవబోయింది, నడుంక్రిందకు జారుతున్న చేతులను తోసేస్తూ. చిర్రెత్తుకొచ్చింది శ్రీధర్‌కి. లేవకుండా అదిమి ఆక్రమించుకొన్నాడు.

''అవును. చెప్పడం మర్చిపోయాను. ప్రక్కింటావిడ కొత్తదుద్దులు చేయించుకున్నారు. చాలా బావున్నాయి.''

ఆమె పెదాలని మూసేసాడు. తమకంతో కాదు వైరాగ్యంతో.

★ ★ ★

యాంత్రిక జీవనం అంటే ఏమిటో మరో నిముషం తరువాత అటు తిరిగిపడుకొన్న శ్రీధర్‌కి బాగా అర్థమయ్యింది. ఒకటా..రెండా..దాదాపు ఇరవై అయిదేళ్ళుగా ఇంచుమించుగా ఆ అనుభవం అదే రీతిలో సాగుతోంది.

'భావప్రాప్తి' అంటారు. అసలు భావం అనేది ఉంటే ప్రాప్తించిందా లేదా అనేది ఆలోచించవచ్చు.

భావరహితం, నిర్వికారం, పైగా అసందర్భ ప్రలాపనలు.. అదీ అతని శృంగార జీవితం.

సహకరించని మనిషిని ఎంత గొప్ప హిప్నాటిస్టైనా హిప్నటైజ్ చెయ్యలేడు.

అలాగే స్పందన లేని మనిషిని...??

మొదట్లో తాను ఓడిపోతున్నాడా అనిపించేది శ్రీధర్‌కి. తరువాత తరువాత అర్థమైంది. ఓటమి తనది కాదని ఇద్దరూ గెలవటం.. ఇద్దరూ ఓడిపోవటం.. ఇంకెక్కడా సాధ్యంకాదు.

ఒకరి కొకరు...ఒకరినొకరు..ఒకరిలో ఒకరు...మనసులేని శరీరాన్ని గెలవటం.. ఓడించటం..రెండూ కష్టమే.

అసలు మనసు ఎందుకు ఉండదు?

ఎందుకు మనసు పడదు..అందుకు..ఆ విందుకు మనసు కలిగించ లేకపోయాడా?

శ్రీధర్‌కి అర్థంకాని సమస్య..పూర్తిగా అర్థమయినా పరిష్కారం లేని సమస్య అదే.

★ ★ ★

''అన్నం వడ్డించేసాను చల్లారిపోతోంది. మనిషితో కటువుగా మాట్లాడ్డం..మళ్ళీ ఆలోచిస్తూ కూర్చోవడం ఎందుకు..రండి'' లలిత పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు. డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చున్నాడు.

మింగుడు పడటం లేదు.

''తినండి..పిచ్చిపిల్ల..ఏం తినకుండా వెళ్ళిపోయింది. దగ్గర సంబంధం అయితే ఏంటంట? ఈరోజుల్లో ఎన్నో మందులు వచ్చా

## మరో తళుక్కు తార

**తెలుగు తెరకి మరో గ్లామరస్ తార పరిచయం అయింది. 'భాగ్యలక్ష్మి బంపర్ డ్రా' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముంబాయి భామ ఫర్జానా ఆ సినిమాలో ఎలాంటి మొహమాటాలూ లేకుండా తన 'గ్లామర్'ని ప్రదర్శించి నలుగురి దృష్టినీ ఆకట్టుకుంది. దీంతో ఆమెకి ఆఫర్లు క్రమంగా వస్తున్నాయని టాలీవుడ్ టాక్. 'ఊహించని విధంగా నాకు తెలుగు ఫీల్డులో అవకాశం వచ్చింది. సక్సెస్ కూడా లభించింది. అయామ్ వెరీ లక్కీ. వీలైనంత వరకూ మంచి సినిమాలు చేస్తూ తెలుగులోనే ఎక్కువగా నటించాలని అనుకుంటున్నాను' అని చిలకపలుకులు పలుకుతోందీ భామ.**



యిగా''

మందులు వచ్చాయిగా అన్న మాటకు నవ్వొచ్చింది శ్రీధర్‌కి. శరీరంలోని బాధని తగ్గించడానికి శరీరంలో కదలిక కలిగించడానికే మందులు కనిపెట్టగలరు. మనసుని కదిలించటానికి మందును ఎవ్వరూ కనిపెట్టలేరు. ఒకవేళ కనిపెట్టినా మనసు లేకుండా వేసుకుంటే ఏం చెయ్యలేదు అది.

''మీ బావగారికి ఫోన్ చేసి చెప్పండి. ఇలా వెళ్ళిపోయిందని''

''అలాగే'' అన్నాడు కాని భోజనం చేసివచ్చి మళ్ళీ కుర్చీలో కూలబడ్డాడు.

మనసు గతంలోకి జారుకుంది.

★ ★ ★

''ఛీ చీమిడి ముక్కుదానా..నన్ను అడక్కుండా నా పెన్ను ఎందుకు తీసావు'' ఎనిమిదేళ్ళ లలిత జడపట్టుకు లాగి ఒక్కటిచ్చాడు పదేళ్ళ శ్రీధర్.

''అమ్మా..అత్తా'' అంటూ రాగం పెట్టింది లలిత.

పరుగెట్టుకొచ్చిన శ్రీధర్ తల్లి విషయం కనుక్కొని ''ఒక్కసారి తీస్తే ఏమయిందిరా..అందుకని కొడతావా'' అని మేనకోడలిని దగ్గరకు తీసుకొంది.

''వాడిది వాడికి పారెయ్. నీకు నేను కొత్తది కొనిపెడతాగా''

''ఊహూ..నాకదే కావాలి''

''నీకూ అలాంటిదే కొంటా నమ్మా''

''ఇంద తీసుకొని ఏడు..నేనే కొత్తది కొనుక్కొంటా'' శ్రీధర్ పెన్ను విసురుతూ అన్నాడు.

''ఏం అక్కర్లేదు..నేనే కొత్తది కొనుక్కొంటా''

''అబ్బబ్బ..ఒక్క నిముషం కూడా కొట్టుకోకుండా ఉండలేరా...రేపు పెళ్ళయ్యాకా ఎలా ఉంటారో'' లలిత తల్లి వచ్చి లలితను తీసుకెళ్ళింది.

★ ★ ★

లలిత, శ్రీధర్ బావామరదళ్ళు.

శ్రీధర్‌కోసం ఆడపిల్లనే కంటానని చెప్పి లలితని కన్నది శ్రీధర్ తండ్రి చెల్లెలు...అయిదోక్లాసు దాకా ఒకే స్కూల్లో చదివారు. ప్రక్క ప్రక్క ఇళ్లే.. టెన్త్ క్లాసు దాకా ఒకే ఊర్లో ఉన్నారు.

ఉద్యోగరీత్యా శ్రీధర్ తండ్రికి వేరే చోటకి ట్రాన్స్‌ఫర్ అవడంతో ఇంటర్ డిగ్రీలు వేరే చోట చదివారు. అయినా మూడు నెలలకోసారి ఏదో సందర్భంలో వాళ్ళ కుటుంబాల మధ్య రాకపోకలుండేవి. అలా కలుసుకుంటూ ఉండేవారు.

శ్రీధర్ పీజీ, లలిత డిగ్రీ ఒకేసారి అయ్యాయి.

శ్రీధర్‌కి ఉద్యోగం రాగానే పెళ్ళి చేసేయాలను కొన్నారు పెద్దలు.

ఓసారి శ్రీధర్ ఫ్రెండొకడు పెళ్ళిచూపులకెడుతూ శ్రీధర్‌ని తోడు తీసుకెళ్ళాడు.

## మా మంచి చెల్లెలు!

**సమీరా రెడ్డి అక్క మేఘన త్వరలోనే పెళ్ళి కూతురు అవుతోందిట. ఆమె కాబోయే భర్త ఓ గ్రీకు బిజినెస్ మాన్‌ట. అక్కాబావలతో విహారయాత్రకి సరదాగా సమీరా కూడా గ్రీస్ వెళ్లిందనేది ముంబాయి తాజా సమాచారం. అక్కడ అక్కాబావల కారుని ఆమే డ్రయివ్ చేస్తూ ఆ దేశ అందాల చూస్తూ ఎంజాయ్ చేసిందిట సమీర. అక్కకి పెళ్లయిపోతోంది మరి ఈ చెల్లాయి సంగతి ఏంటో? అని ఆకాశంలోకి చూస్తున్నారు సినీజనాలు.**



ఆ అనుభవం ఆ ఫ్రెండ్‌కన్నా శ్రీధర్‌కి ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది.

మరో ఫ్రెండ్ ఒకడు ప్రేమలోపడి పెద్దలనెదిరించి పెళ్ళిచేసుకొన్నాడు. వారిద్దరు ప్రేమలో పడినప్పటినుంచి ఆ విషయాలన్నీ శ్రీధర్‌తో చెప్పేవాడు.

ఆ ఫ్రెండ్, శ్రీధర్ ఒకే రూంలో ఉండేవారు. అప్పుడప్పుడు ఆమె అతనికోసం శ్రీధర్ రూంకొచ్చేది.

ఆమెను చూసినప్పుడు శ్రీధర్ ఫ్రెండ్‌లోని ఉద్వేగం...సర్వస్వం మరిచిపోయి ఒకళ్ళకేసి ఒకళ్ళు చూస్తూ కూర్చోవటం శ్రీధర్‌కి వింతగా ఉండేది.

ప్రేమలో పడకుండానే, పెళ్ళిచూపులు కూడా లేకుండానే శ్రీధర్ పెళ్ళి అయిపోయింది లలితతో. ఆమె పెళ్ళిలో తలవంచుకోవాలంటే వంచుకొంది. సిగ్గుపడకపోతే బాగుండదంటే సిగ్గుపడింది.

శ్రీధర్‌కి తన ఆఫీసులో కొత్తగా చేరిన అమ్మాయిని చూసినప్పుడు మాట్లాడినప్పుడు కలిగిన ఫీలింగ్ శోభనం గదిలో కలుగలేదు. వయసు పరమైన వేడి తగ్గినా మనసు చల్లబడలేదు.

ఏదో వెలితి ఫీలయ్యాడు శ్రీధర్ మొదటి రాత్రే.

అందరి భార్యల్లా 'ఏమండీ' అని సంబోధిస్తే బాగుంటుందని అనుకొనేవాడు. కానీ ఆమె అలవాటుకొద్దీ పది మందిలో ఉన్నప్పుడు కూడా 'బావా' అనే పిలిచేది.

'ఏమండీ' అని ప్రయత్నించినా కొసలో అప్రయత్నంగానే 'బావా' అని వచ్చేసేది.

ఆమెకు దైవభక్తి ఎక్కువ. ఆచారాలు చాలా బాగా పాటిస్తుంది. చీరలు, నగలు, నవలలు, వినోదం అంటే సినిమాలు..వీటిపైనే ఆసక్తి.

సాధారణంగా ఆ కాలపుఆడపిల్లలు అంతే. అది సహజం.

కానీ ఇంకొక అత్యంత సహజమైన అంశం...ఇంకొకటుంది.

'సంసారం' అంటే తప్పు అనే భావన. ఏవగింపు కూడా. సాధారణంగా స్తబ్దంగా ఉండే లిబిడో, వాంఛ కొందరిలో ఆలస్యంగానైనా తలఎత్తుతుంది.

కానీ ఆమెలో మార్పులేదు.

తొలినాళ్ళల్లో సిగ్గు, పిల్లలు, వారి

పెంపకం పైనే దృష్టి ఎక్కువగా ఉంటుంది. పిల్లలు స్కూలుకెళ్ళే వయస్సు వచ్చేసరికి కొంత తీరిక దొరుకుతుంది. మిగతా విషయాలమీద దృష్టిపెడతారు.

భర్తతో ఎక్కువ టైం గడపాలనిపిస్తుంది. అప్పటివరకు 'మొక్కుబడి' అనుభవంలోని 'పరవశం' అర్థమవ్వడం మొదలవుతుంది. కానీ భర్త పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. ఆర్థిక అవసరాల మీదకి దృష్టి పోతుంది. 'అందుకు' ఇటు 'సుముఖత' అటు 'విముఖత' ప్రారంభమవుతాయి.

వికసిస్తున్న పరువాలను తట్టుకోగలిగినా తట్టుకోలేనేమో అనే సంశయం కలుగుతుంది.

సంశయం కలిగిందా.. ఫినిష్..

ఆమె స్పందిస్తే అటువంటి పరిస్థితి ఎదురయ్యేదేమో శ్రీధర్‌కి... లలితలో స్పందనే అంతగా ఉండదు. కానీ అది 'ఫ్రిజిడిటి' కాదని శ్రీధర్ నమ్మకం.

చిన్నప్పటినుంచి తెలిసి ఉండటంవలన అలా జరుగుతోందని శ్రీధర్ విశ్వాసం.

శ్రీధర్ చిన్నప్పుడు మేనత్త ఇంటికెళ్ళినప్పుడు ఆ ఇంట్లో కొత్తవాళ్ళు ఎవరయినా ఉంటే 'లలిత మొగుడు'గానే పరిచయం అయ్యేవాడు.

లలిత శ్రీధర్ పెళ్ళాంగానే చెలామణి అయ్యింది చిన్నప్పటినుంచి.

శ్రీధర్ వివాహం జరిగినప్పుడే అతని ఫ్రెండ్ వివాహం కూడా జరిగింది. అతని అత్తగారిది కూడా శ్రీధర్ అత్తగారి ఊరే... పండుగలకు ఇద్దరూ అత్తగార్ల ఇళ్ళకు వెళ్ళడం... అక్కడ ఒకరి ఇంటికి ఒకరు వెళ్ళడం జరిగేది. శ్రీధర్ ఫ్రెండ్‌ది దూరపు సంబంధం కావడంతో అతని అత్తగారింట్లో ప్రత్యేకంగా చూస్తున్నట్లు శ్రీధర్‌కి అనిపించింది. శ్రీధర్‌కి నిరాదరణ అనేదేమీ లేకపోయినా సమ్‌థింగ్ మిస్సింగ్ అనిపించేది.

అతని భార్య సిగ్గుపడటం, ఏమండీ అని పిలవడం, ఎదురు చెప్పకపోవటం ఇదిగా ఉండేది. లలిత తనని అంతగా పట్టించుకోవటం లేదు అనే భావం బలపడింది శ్రీధర్‌లో.

కాన్పుకి పుట్టింటికెళ్ళింది లలిత. అప్పట్లో స్కూటర్ ఉండేది కాదు శ్రీధర్‌కి. రోజూ సిటీ బస్సు మీదే ఆఫీసుకు వెళ్ళేవాడు. ఆ రోజు బస్‌స్టాప్ దగ్గర వెయిట్ చేస్తుంటే ఓ అందమైన అమ్మాయి వచ్చి నుంచుంది, బస్సు కోసం.. చూడకూడదనుకుంటూనే మూడు నాలుగుసార్లు పరికించాడు ఆమెని.

తను ఎక్కవలసిన బస్సే ఆమే ఎక్కింది.

అదృష్టం అనిపించింది శ్రీధర్‌కి. ఇంకా చూడొచ్చనుకున్నాడు.

తను దిగిన చోటే ఆమె దిగింది.

బస్సు ఎక్కే ముందు తనని చూసి ఉండటం వలన ఆమె శ్రీధర్‌ని ఆమె వెళ్ళాల్సిన ఎడ్రస్ గురించి అడిగింది.

ఆమె శ్రీధర్ పనిచేసే ఆఫీసులోనే కొత్తగా అపాయింట్ అయిన రమ.

ఆనాటి నుంచి ప్రతీరోజు బస్‌స్టాప్‌లో రమ కోసం ఎదురుచూసేవాడు శ్రీధర్. ఆమె వచ్చేవరకు బస్సులు వదులుకొనేవాడు.

ఆమె తన వైపు చూస్తే బాగుంటుంది అనుకొనేవాడు. ఆమె వచ్చి అతనిని చూసి పలకరింపుగా నవ్వే నవ్వుకోసం ఎదురుచూసేవాడు.

ఏరోజైనా ఆమె రాకపోతే చూసి చూసి లేట్‌గా వెళ్ళేవాడు లేదా మానేసేవాడు.

తాను పెళ్ళైన వాడినని తన పద్ధతి సరి అయినది కాదని ఎంత నచ్చచెప్పుకున్నా మనసులోని 'అలజడి'ని ఆపలేకపోయేవాడు.

లలితతో కలిసినప్పుడు కూడా కలగని అలజడి అది.

రమ వెడ్డింగ్ కార్డు ఇచ్చినప్పుడు అతని మూగవేదనకు అంతులేదు. అర్థం ఉందా అంటే ఉంది. లేదు అంటే లేదు.

ఎంతో ఆత్మవిమర్శ చేసుకొంటే శ్రీధర్‌కి అర్థమయిన విషయం ఒకటే- దగ్గర సంబంధాలు, మేనరికాలు చేసుకోకూడదని.

డాక్టర్లు చెప్పే కారణాల వలన కాదు.

మనసు కోల్పోయే అనుభూతులను దృష్టిలో పెట్టుకొని తీసుకొన్న నిర్ణయం అది.

'ఎదురు చూపులు చూడాల్సి రావడం', 'తన వేపు ఓసారి చూస్తే చాలు జన్మ ధన్యం అయ్యింది అనుకోవడం', 'కళ్ళల్లో కళ్ళు పెట్టి కాలాన్ని మర్చిపోయి చూస్తూ కూర్చోవటం..' అలాంటి ఎన్నో అనుభూతులు..

ముక్కు చీమిడి నుంచి ముక్కుపుడక వరకు ఎరుగున్న మొహం మోహాన్ని కలిగిస్తుందా? మైమరపిస్తుందా?

ఎవరిని ప్రేమించాలి అనేది ముందే నిర్ణయం కాకూడదు.. ప్రేమించిన వ్యక్తిని పెళ్ళి చేసుకోవడానికి, పెళ్ళి చేసుకొన్న వ్యక్తిని ప్రేమించడానికి చాలా తేడా ఉంది. రెండోదానిలో 'ప్రేమ' ఒక బాధ్యతగా నిర్వహించబడే అవకాశం ఉంది. సహజసిద్ధంగా, గుండెలో కలిగిన అలజడి, చూపుల సంగమం, మనసుల ఊసుల లోంచి పుట్టిన ప్రేమలోని అనుభూతి, మాధుర్యం వేరు. ప్రేమ పెళ్ళిళ్ళు విఫలం అవడానికి కారణం ప్రేమకి ఆకర్షణకి మధ్య తేడాని గుర్తించకపోవడం.. పెద్దల సహకారం ఉండకపోవడం కూడా కావొచ్చు. భార్యాభర్తలకన్నా అప్పుడప్పుడు చిన్న చిన్న కలతలు వస్తూ ఉంటాయి. గొడవ పడినప్పుడు దగ్గర సంబంధాలలో అయితే వంశవృక్షాలతో సహా దెప్పిపొడుపులుంటాయి. తెలిసి తెలియని చిన్నతనంలోని చేష్టల నుంచి దుయ్యబట్టడం మొదలవుతుంది. ఎంతసేపు చిన్నప్పటి మనస్తత్వమే గుర్తువస్తుంది. మనసు ఎదుగుదలని గుర్తించకపోవడంతో పరస్పర గౌరవం చాలా తక్కువగా ఉంటుంది.

దూరపు సంబంధాలలో భయం ప్రధానంగా 'ఎలాంటి వారో.. అమ్మాయి సుఖపడుతుందో లేదో' అనే అంశాలకు సంబంధించింది.. సుఖపడటం అనేది మనసులు ఎంతగా దగ్గరయ్యాయి అనేదాన్ని బట్టి ఉంటుంది గాని ఎంత దగ్గర సంబంధం అనేదాని మీద కాదు. సుఖంగా ఉండటం అనేది మనసుకి భావనకి సంబంధించిన విషయం.

భార్యాభర్తలు ఒకరిపట్ల ఒకరు విధేయత కలిగే ఉండొచ్చు. కుటుంబ నిర్వహణలో బాధ్యతాయుతంగానే ఉండొచ్చు. ఇల్లు, వాకిలి, పిల్లలతో సంసారం హాయిగానే కనిపించవచ్చు. సుఖం అనేది శారీరకం, భౌతికంగా అనుభవించేది మాత్రమే కాదు.

ఆలోచించే మనసుంటే మాత్రం కొంత అసంతృప్తి తప్పదు.

తన అనుభవం దృష్ట్యా తాను కోల్పోయిన అనుభూతులను తన కొడుకు కోల్పోకూడదని శ్రీధర్ తన కళ్ళముందు పెరిగిన చెల్లెలి కూతురు కోడలుగా చేసుకోవటానికి ఇష్టపడలేదు.

అయితే కిరణ్-కావ్య కోల్పోయే 'అనుభూతులు' 'థ్రిల్స్' గురించి విపులంగా చెల్లికి, బావా అని పిలిచే భార్యకి చెప్పుకోలేకపోతున్నాడు. చెప్పబోతే 'కథలు' చెప్పొద్దంటున్నారు. జీవితం వేరు కథలు వేరు అంటున్నారు. కలలు కలలుగానే మిగిలిపోవాలా? కథలకే పరిమితమవ్వాలా? పాపం శ్రీధర్.

అతడిని ఎవరూ అర్థం చేసుకోవటం లేదు.

☆

